రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు

**- రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ : ఎమ్మెల్యే**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, జులై 19, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కరెంటు కోతలు ప్రభుత్వామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రైతు వేదికలతో పాటు సింగిల్ విండో కార్యాలయాన్ని దుకాణాల సముఆయాన్ని గోదాములను ఆయన ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీఠవేసి నాణ్యమైనవిద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. అలాగే దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు భీమా సాగుకు సహాయం పడేందుకు రైతు బంధు పథకాలను అందిస్తుంటే కండ్లులేని కాంగ్రెస్ నాయకులు ఉచిత విద్యుత్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కతోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సైతం ఒక్క రైతు అని ఆయన ఆలోచన అంతా రైతుల అభివృద్ధి చెందాలనే ఆశయముతోనే చెప్పినవి, చెప్పనివి ఎన్నో వినూత్న పథకాలు ప్రవేశపెట్టిన రైతు బంధువుడు కేసీఆర్ అని కోనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కట్ పంటలన్ని ఎంఇపోయేవని, ట్రాన్స్‌ఫార్మర్లు ఖాళీపోతుండేవని, రైతు ధర్నాలు, ఆందోళన చేసేవారని ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులకు గుర్తు చేశారు. ప్రతి పక్ష పార్టీల మాటలు వింటే గోసలు పడాల్సి వస్తుందని ప్రజలు గమనించి రైతు బంధవుడు కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్,, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, విండో ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, డీప్యూటీ ఈఈ చిరంజీవచారీ,మండల ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఓ మధుసూదన్,డీప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య, ఉమ్మడి మండలాల రైతు కోఆర్డినేటర్లు రెడ్డి నర్సింలు,, వజ్రలింగం, పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హాఫీజ్, సర్పంచులు ఆదీలక్ష్మీ, నర్సింహ్మారెడ్డి, బాలరాజు, రాంరెడ్డి, సీఈఓ మైమూద్, నాయకులు మన్నె నారాయణ, సుందర్, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి రైతాంగ సమస్యలపై అవగాహన లేదు

**-ఉచిత విద్యుత్‌పై వ్యాఖ్యలకు నిరసన తీర్మానం**




మూడుచింతలపల్లిలో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసన తీర్మాణం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట్, జులై 19, ప్రభాతవార్త:**
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి రైతుల సమస్యలపై అవగాహన లేదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై ఎంపీ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని మూడుచింతలపల్లి మండల కేంద్రం చౌరస్తాలో బుధవారం జరిగిన నిరసన తీర్మాణం కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉచితాలు వద్దంటూ రేవంత్‌రెడ్డి పేదలకు అన్యాయ చేయాలని చూస్తున్నారని 3 గంటల కరెంట్ ఇస్తే చాలు అంటున్నాడని, మళ్లి పాత రోజులు వస్తాయంటూ వ్యాఖ్యలు చేయడం రైతులపై ఉన్న చిత్తశుద్దికి నిదర్శనమన్నారు. రేవంత్‌రెడ్డి మాటలతో కాంగ్రెస్‌పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి ఋజువైందని కాంగ్రెస్ దళారుల కోసం, బిజెపి పార్టీ అదాని, అంబానీల కోసం పనిచేస్తే కేసీఆర్ రైతుల కోసం ఆహర్నిషలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెబుతారని మంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ చామకూర మహేందర్‌రెడ్డి, ఎంసీ పల్లి ఎంపిపి వి.హారిక మురళీ గౌడ్, డిసిఎంఎస్ వైఎస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, కార్యదర్శి అనిల్‌రెడ్డి, ఎంసీ పల్లి సర్పంచ్ జామ్ రవి, ఎంపిటిసి నాగరాజు, కేశవాపూర్ సర్పంచ్ ఇస్తారి, మేడ్చల్ ఎఎంసీ వైఎస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంసీ పల్లి మండల మాజీ అధ్యక్షులు వంగ లక్ష్మారెడ్డి, ఎన్. విష్ణుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి

**యాచారం, జులై 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగార్జునసాగర్ హైవేపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన కల్పించాలని కోరుతూ బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి, తక్కల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ పగడాల శ్రీశైలం బుధవారం రాచకొండ పోలీస్ కమీషనర్‌కు విన్నవించారు. హైద్రాబాద్ సాగర్ రింగ్ రోడ్డు నుండి నాగార్జునసాగర్ వెళ్లే వాహనాల రద్దీ పెరగడంతో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి తోడు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో అమాయక ప్రజల ప్రాణాలు బలి అవుతున్నాయన్నారు. ప్రైవేట్ వాహనాలు పరిమితికి మించి ప్రయాణీకులను తరలించడంతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వాహనదారులకు అవగాహన కలి ్పంచాలని కోరారు. నిబంధనలు అతి క్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సాగర్, ఇబ్రహీంపట్నం నుండి మాల్ వరకు ఎక్కువ శాతం ప్రమా దాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. వాహనాల రద్దీ పెరిగిన కారణంగా అవస రమైన చోట ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సిబ్బందిని నియమించాలని, వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించాలని కోరారు.

# నిరాటంకంగా నకిలీ విత్తనాల దందా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

**-దాడుల**
**సమాచారం చేరవేస్తున్న అధికారులు**
**-ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు**
**-మంత్రి సబితారెడ్డి సీరియస్**
**-దుకాణాలపై చర్యలకు ఆదేశం**
**-ఆర్అండ్‌బి రోడ్ల దుస్థితిపై సభ్యుల మండిపాటు**
**-విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఆందోళన**
**-ఇదీ జడ్పీ సర్వసభ్య సమావేశం**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలో నకిలీ విత్తనాలు రాజ్యమేలుతున్నాయి. ఆరుగాలం శ్రమించే రైతన్న నష్టపోతున్నాడు. నకిలీ పత్తి విత్తనాలపై సమాచారం ఇచ్చినా అధికారులు చర్యలకు వెనకంజ. పైగా ఫర్టిలైజర్ యజమానులకు, నకిలీ విత్తన సరఫరా దారులకు ముందుస్తుగా సమాచారం చేరవేస్తున్నారు. ఇలాగైతే ప్రభుత్వ సంకల్పం దెబ్బతింటుందని వికారాబాద్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రి పీ.సబితారెడ్డి హాజరైనారు. ఎజెండాలోని వ్యవసాయరంగం అంశంపై జిల్లా అధికారి గోపాల్ సమీక్షిస్తుండగా దౌల్తాబాద్, మర్పల్లి, కోటపల్లి, పెద్దేముల్ మండలాల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఖరీఫ్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు ఎన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహించారని సభ్యులు ప్రశ్నించారు. గోకఫస్లవాద్, బాలంపేట, దౌల్తాబాద్, కోటపల్లి, మర్పల్లి, బంట్వారం, పెద్దేముల్ తదితర ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు జోరుగా విక్రయించారని వారు ఆరోపించారు. తనిఖీ చేసిన షాపులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సభ్యులు నిలదీశారు. తాము స్వయంగా నకిలీ విత్తనాలపై సమాచారం ఇస్తే అధికారులు ముందుస్తుగానే దాడులు సమాచారాన్ని ఫర్టిలైజర్ యాజమానులకు చేరవేశారని ఆరోపించారు. దానివల్ల అధికారులు రాక ముందే దుకాణాలు మూసివేసి వెళ్లిపోతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. కొంతమంది అధికారులకు మామూళ్లు ఉన్నందున ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సోయాబీన్ విత్తనాలను సబ్సిడీ కింద ఇవ్వాలని పెద్దేముల్ సభ్యుడు డిమాండ్ చేశారు. ఇక్కడ పంపిణీ చేయనందున కర్నాటక నుంచి తెప్పించామని గుర్తు చేశారు. నకిలీ విత్తనాలపై సభ్యులు లేవనెత్తిన అంశంపై మంత్రి సబిత సీరియస్‌గా తీసుకున్నారు. అధికారులు ఎన్ని దుకాణాలను తనిఖీ చేశారని, ఎన్నింటిని సీజ్ చేశారని జిల్లా అధికారి గోపాల్‌ను ప్రశ్నించారు. ఇప్పటి వరకు 90 శాతం శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించామని, పలుచోట్ల కేసులు నమోదు చేశామని తెలిపారు. సీఎం కేసీఆర్ నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రత్యేక దృష్టి సారిస్తే జిల్లాలో ఇలా ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. విజిలెన్స్ టీముల ద్వారా దాడులు ముమ్మరం చేసి కేసులు నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. ఆయా షాపులను సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఆర్అండ్‌బి రోడ్లు ముందుకు సాగడం లేదని సభ్యులు మండిపడ్డారు. కుల్కచర్ల, దోమ, మర్పల్లి, దౌల్తాబాద్, పెద్దేముల్, కోటపల్లి సభ్యులు ఆర్అండ్‌బి రోడ్ల నత్తనకడపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వంతెనలు, రహదారుల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయినా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. తాండూరు నుంచి వికారాబాద్ రహదారి, తట్టేపల్లి-అడ్కిచర్ల రహదారి, దౌల్తాబాద్ మండలం సల్తాన్‌పూర్ వంతెన, దోమ రహదారి, కుల్కచర్ల మండల రహదారు లపై నిలదీశారు. ఆర్అండ్‌బి అధికారి సరైన వివరణ ఇవ్వలేకపోయారు. ఎనిమి దేళ్లగా పనులు సాగదీస్తున్నారని, కాంట్రాక్టర్లను మార్చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యావ్యవస్థ అవస్థల్లో ఉందని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఎస్ఎస్‌సీ ఫలితాలు చాలా తక్కువగా వచ్చాయని, విద్యాశాఖ అధికారుల పనితీరుకు ఈ ఫలితాలు నిదర్శనమని ఎద్దేవా చేశారు. డీఈవో రేణుకాదేవి మాట్లాడుతుండా మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల యూనిఫారాల పంపిణీ వంటి అంశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని అన్నారు. యూనిఫారాల కుట్టు బాగాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బంట్వారంలో సన్నబియ్యం బదులు దొడ్డు బియ్యం వండుతున్నారని సభ్యురాలు ఆందోళ న వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వహించే ఎంఈవోలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, పంచాయత్‌రాజ్, జిల్లా పంచాయతీ విభాగాలపై సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్‌చైర్మన్ బైండ్ల విజయ్, డిప్యూటీ సీఈవో సుభాషిణి, జిల్లా అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

### ప్రజాసమస్యలు పరిష్కరించడంలో సమావేశంలో ఎంతో ఉపయోగం : జడ్పిచైర్‌పర్సన్ సునితారెడ్డి

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జిల్లా పరిషత్ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందని జడ్పిచైర్‌పర్సన్ సునితామహేందర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం జరిగిన వికారాబాద్ జిల్లా పరిషత్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఖరీఫ్‌లో లోటు వర్షపాతం నమోదు కావడం ఆందోళన కలిగిస్తుందని రైతులు ఆలస్యంగా పంటలు సాగు చేశారని రైతులు ఎలాంటి పంటలు సాగుచేయాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఇక రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే పంటల సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో రైతులకు సూచనలు చేయాలని అన్నారు.రైతులకు ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు సద్వినియోగం అయ్యేల సూచనలు,సలహాలు ఇవ్వాలని తెలిపారు.ధరణీ సమస్యల వలన అక్కడక్కడా చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటి వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ గారు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించారని ఇంకా కొన్ని పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని సూచించారు.మన జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు అయినందున వైద్యం,విద్య మెరుగుపడాలన్నారు.గ్రామాల్లో పల్లెదవఖానాలు,పట్టణాల్లో బస్తీ దవఖానాలతో ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నారు.జిల్లా అభివృద్ధిలో జడ్పికీలక భూమిక పోషిస్తుందని జడ్పి నిధులతో గ్రామాల్లో సిసి రోడ్డు,మురుగు కాలువలు,పొలాలకు పానాదులు,నీటి సమస్యలు న్న దగ్గర బోర్లు వేయించడం డ్వాక్రా,అంగన్‌వాడీ భవనాలు,నిర్మించడం వంటి పనులు చేశామని తెలిపారు.జిల్లా సమాగ్రాభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# హిమాయత్ సాగర్ సమీపంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చితున్న దృశ్యం



అధికారులతో వాగ్వాదం చేస్తున్న యాజమానులు

**శంషాబాద్ జులై19,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని హిమాయత్ సాగర్ సమివంలో వెలసిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు.మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెల్లవారుజామున నాలుగు గంటల నుండి రంగంలోకి దిగి పలు ప్రహరీ గోడలను కూల్చివేశారు.కూల్చివేతలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందంతో ఆయా స్థలాల యజమానులు అక్కడికి చేరుకొని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ సంఘటన మున్సిపల్ పరిధిలోని కొత్వాలు గూడ వార్డులో చోటు చేసుకున్నది,సర్వేనెంబర్ 53,54 భూముల్లో గత కొన్ని రోజులుగా ప్రహరీ గోడల నిర్మాణం జరుగుతున్నది.కాగా బుధవారం తెల్లవారుజామున మున్సిపల్ అధికారులు తమ సిబ్బందితో వెళ్లి జెసిబిలతో ప్రహరీ గోడలను కూల్చివేశారు.ఈ సందర్భంగా తీవ్ర వాగ్వాదం జరగడంతో మున్సిపల్ అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తమ విధులను అడ్డుకొని తమపైకి దౌర్జన్యానికి దిగారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.హౌస్ నంబర్లు ఉన్న కూల్చివేశారు.తమ స్థలాలకు రక్షణగా ప్రహరీ గోడలు నిర్మించుకున్నామని ఆయా స్థలాలలో నిర్మాణం కోసం తాము అనుమతి తీసుకోగా ఇప్పటికే ఇంటి నంబర్లు కూడా కేటాయించారని బాధితులు తెలిపారు. ఎన్టీరామారావు కేటాయించిన చోట ఎలాంటి నోటీసులు ముందస్తు హెచ్చరికలు లేకుండా అర్ధరాత్రి వచ్చి కూల్చివేడయం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమంగా తమ స్థలంలోకి చొరబడి నిర్మాణాలను కూల్చివేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటామని న్యాయపరంగా వారిపై పోరాడుతామని హెచ్చరించారు.

**అక్రమ నిర్మాణాలు కొనసాగనివ్వం : కమిషనర్**
శంషాబాద్ మున్సిపల్ పరిధిలో ఇకపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు కొనసాగనివ్వమని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు.అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# సొమ్ము ప్రజలది..సోకు కెసిఆర్ ది : గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,జులై 19, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పేరుతో ప్రజల సొమ్మును కేసీఆర్ దేశ వ్యాప్తంగా పంచిపెడుతున్నారని, సొమ్ము ప్రజలదైతే..సోకు కేసీఆర్ దని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి చేపట్టిన యువ పోరాట బస్సు యాత్ర బుధవారం వికారాబాద్ కు చేరుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని కొండా బాలక్రిష్ణారెడ్డి గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, కేసీఆర్ ఇచ్చిన 101 హామీల్లో కేవలం 6 హామీలు మాత్రమే అమలు చేశారని అన్నారు. కేసీఆర్ టోపీ పెట్టుకుని బయల్దేరారు అంటే..ప్రజలకు టోపీ పెట్టినట్లేనని విమర్శించారు. ప్రపంచంలో అత్యంత అబద్దాలు అడే కుటుంబం కేసీఆర్ కుటుంబమేనని, అసెంబ్లీ సాక్షిగా అబద్దం ఆడి రాజ్యమేలుతున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఉద్ఘాటించారు. వారిని అనుసరించిన మంత్రి సబితమ్మ కూడా అదే తరహాలో అబద్దాలు ఆడుతుందని, కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు సబితక్క మాట చెబితే చేసేదని, ప్రస్తుత కేసీఆర్ ప్రభుత్వంలో జిల్లా ప్రజలకు ఏమి చేయలేకపోతుందని విమర్శించారు. మర్పల్లి మండలంలో వడ గండ్ల వానతో ఎంతో మంది రైతులకు పంట నష్టం వాటిల్లితే..మంత్రులు హెలిక్యాప్టర్‌లో పర్యటించారు తప్ప రైతులకు చేసిందేమి లేదని ఎద్దేవ చేశారు. త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వంద సీట్లు గెలుచుకోవడం ఖాయమని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ, ప్యాకేజీ లీకేజీ లతో కేసీఆర్ గ్రూప్ 1 పరీక్ష లను అస్థవ్యస్తంగా నిర్వహించి నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికీ అమలు పర్చలేరని విమర్శించారు. చేవెళ్ల ప్రాణహిత, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల నిర్మాణాలు నీటిమాటలేనని ఎద్దేవ చేశారు. పోలీసు బలగాలు లేనిదే ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో తిరగలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఎక్కడ అధికార పార్టీ ఎమ్మెల్యేలు పర్యటించిన వారు ఏం అభివృద్ధి చేశారో ప్రశ్నించేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు ముందుంటారని స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టిన తగ్గేది లేదని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి కొల్కుంద సంతోష్‌కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సతీష్‌రెడ్డి, వికారాబాద్, బంట్వారం మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, పోచారం వెంకటేశం, నాయకులు నర్సింలు, జాఫర్, జె.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

### అదనపు కలెక్టర్‌గా విజయేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



కలెక్టర్ ఆమోయ్‌కుమార్‌కు పూలమొక్క అందజేస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 19, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా విజయేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు సీ ్వకరించారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి పూలమొక్క అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఏనుగు నర్సింహ్మారెడ్డి బదిలీపై వెళ్లగా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ హోదాలో గజ్వేల్ ఆర్‌డిఓగా విధులు నిర్వహిస్తున్న విజయేందర్‌రెడ్డికి ప్రభుత్వం పదోన ్నతి కల్పించి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది. ఈమేరకు విజయేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో ఏసీ నర్సింహ్మారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి చంద్రావతి, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### నకిలీ అల్లంపేస్ట్‌ను అమ్ముతున్న వ్యక్తులపై కేసు నమోదు

**పూడూరు, జులై 19, ప్రభాతవార్త :** నకిలీ అల్లంపేస్ట్‌ను అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులపై చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన పూడూరు మండలం మన్నెగూడలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.రాంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం షాద్‌నగర్,రైతు కాలనీకి చెందిన అబ్దుల్ షబ్బీర్ (27),బంజారి దర్వాజ,గోల్కొండ కాలని,హైద్రాబాద్‌కు చెందిన హుస్సేన్ అహ్మద్ (38) అనే వ్యక్తులు బుధవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడలో ఆటోలో నకిలీ అల్లంఫేస్ట్‌ను తెచ్చి అమ్ముతున్నారు.ఈ విషయాన్ని గుర్తించిన పోలీసులు సదరు వ్యక్తులను పట్టుకొని వారినుండి 4 క్వింటాళ్ల 35 కిలోల నకిలీ అల్లంపేస్ట్‌ను స్వాదీన పరుచుకొని కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ గిరి తెలిపారు.



పూడూరు మండలం మన్నెగూడలో నకిలీ అల్లం పేస్ట్‌ను అమ్ముతున్న వ్యక్తులు

# రైతులకు ఆర్థిక సాధికారత చేకూర్చేలా ఎన్ఆర్ఈజీఎస్ లక్ష్యం

**-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరో కీలక నిర్ణయం**

**-పండ్ల తోటలకు ఆర్థిక సహాయం..చిన్న,సన్నకారు రైతులకు అవకాశం**

**-జిల్లాకు 1571 ఎకరాల లక్ష్యాల నిర్దేశం -5 ఎకరాల్లోపు రైతులు అర్హులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**
రైతులకు ఈర్థిక సాధికారత చేకూర్చేలా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరో కీలక నిర్ణయం తీసుకున్నాయి.జాతీయ ఉపధిహామీ పథకాన్ని ఎఉత్పాదకత దిశగా మళ్ళిస్తూ ఇప్పటికే పథకంలో భాగంగా భూముల అభివృద్ధి,సాగునీటి వసతి కల్పన,చేపల చెరువుల తవ్వకం,గొర్రెలు, మేకల షెడ్ల నిర్మాణం చేపడుతున్నారు.తాజాగా జాతీయ ఉపాధిమమీ పథకంలో భాగంగా కొత్త రకం ఉద్యాన పంటల సాగును అనుసంధానిస్తూ నిర్ణయం తీసుకున్నారు.డ్రాగన్ ఫలాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ఈ పంట సాగు ద్వారా రైతులు ఆరికంగా లబ్ది పొందేలా ఉపాధిహామీ పథకంలో భాగంగా తెలంగాణా గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు చేపడుతుంది.

**సన్నచిన్నారు రైతులకు అవకాశంః**
ఆహారంలో పండ్లు చేరిస్తేనే సమతులాహారు అధిక ధరలు ఉండడంతో పేదలు వీటిని కొనలేని పరిస్థితి,సాగు విస్తీర్ణం తక్కువై,డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేకపోవడంమే ఇందుకు కారణం.రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగ ప్రోత్సహం అండడంతో రైతులు ఉద్యాన పంటలకు దూరమవుతున్నారు.ఈ తరుణంలో ఉద్యాన సాగుకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసి రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. జిల్లాకు ఈ ఏడాది 1571 ఎకరాలు లక్ష్యాలను నిర్దేశించింది.

**నెలాఖరులోగా లబ్ధిదారుల గుర్తింపుః**
ఉపాధిహామీ పథకం కకింద 2008 నుంచి పంటలను ప్రోత్సహిస్తున్నారు.పథకంలో భాగంగా ఎక్కువగా మామిడి తోటల సాగు కొనసాగుతోంది.ఇదే క్రమంలో కొత్త రకం వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారు.ఉపాధి జాబ్‌కార్డు,ఐదు ఎకరాల్లోపు విస్తీర్ణం ఉన్న రైతులను అర్హులుగా పరిగణిస్తారు.అ ఏడాది 1571 ఎకరాల్లో పండ్ల తోటలకు రాయితీ అందజేయాలని నిర్ణయించారు.

**ఉపాధిహామీ,పీఎంకేఎస్‌వైతో అనుసంధానం సబ్సీడీ డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యంః**
ఉపాధిహామీ పథకంలో జాబ్‌కార్డు కలిగి ఉన్న ప్రతి సన్న,చిన్నకారు రైతులు ఈ పథకం కింద లబ్ధిపొందేందుకు అర్హులు.గ్రామంలోని సన్న,చిన్నకారు రైతులు ఎంతమంది రైతులు ముందుకువచ్చినా అందరికి ఈ పథకాన్ని వర్తింపజేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది.ముందుగా రైతులు తమ పొలానికి భూసార పరీక్ష చేయించుకోవాలి. అనంతరం రైతులు పట్టాదారు పాసుపుస్తకం,జాబ్‌కార్డు,ఆధార్‌కార్డు,బ్యాంకు పాసుపుస్తకంతో ఎంపీడీఓ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.రైతు పొలంలో నీటి సౌకర్యం తప్పనిసరి(బోరు లేదా బావి),టీఎస్ఎంఐపీ మార్గదర్శకాలు ప్రకారం డ్రిప్ సబ్సీడీపై అందజేయబడుతుంది.రైతుల ఆసక్తి మేర విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. ఎంపిక చేసిన వారి పొలంలో గుంతలు తీయిస్తారు.నిర్ణత మొత్తంలో మొక్కల ఖర్చును భరించనున్నారు.నాటిన తొలి ఏడాది ఎరువులు,మొక్కకు రూ.25 చొప్పున చెల్లించనున్నారు.కర్రను ఊతంగా ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కోదానికి రూ.17 ఇవ్వనున్నారు. మూడేళ్ళ పాటు నిర్వహణకు మొక్కకు నెలకు రూ.10 చొప్పున చెల్లిస్తారు.

**ఈ ఏడాది లక్ష్యం 1571 ఎకరాలుః**
పండ్ల తోటల సాగుకు రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఆసక్తి ఉన్న వారు అధికారులను,ఉపాధిహామీ సిబ్బందిని,మండల పరిషత్ కార్యాలయాల్లో సంప్రదించాలి.కలెక్టరేట్లోని ఉద్యానశాఖ,డీఆర్డీఓ కార్యాలయాల్లోను సమాచారం తెలుసుకోవచ్చు.కొత్త తరహ పంటల వైపు మొగ్గు చూపితే సేద్యం లాభ సాటిగా మారుతుందని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ తెలిపారు.

## పిట్టెలగూడెంలో ఘనంగా బోనాల వేడుకలు



పిట్టెలగూడెంలో బోనాల వేడుకల్లో పోతు రాజుల విన్యాసం

**నందిగామ జూలై19,ప్రభాతవార్త :**
తెలంగాణ సంస్కృతి,సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన పోచమ్మతల్లీ బోనాల వేడుకలు నందిగామ మండలం పిట్టెలగూడం గ్రామంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు,వార్డు సభ్యుడు గంగిశెట్టి చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల వేడుకలు పండగ వాతావరణాన్ని తలపించి ఆధ్యాత్మికతను చోటు చేసుకుంది.మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకొని,పోతురాజు ఆటపాటల విన్యాసం మధ్య ఊరేగింపు నిర్వహించారు.ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వర్షాలు సంవృద్ధిగా కురవాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించమని అమ్మవారిని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూలై19,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో బంగారు పద్ద జంగయ్య లివర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధితుడికి 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్స్ ఆలూరి పాండు,నరేందర్ గౌడ్,మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు డేవిడ్ కిషన్ ప్రశాంత్ రెడ్డి,నరసింహ భరత్ రెడ్డి,శ్రీను,జనార్ధన్ రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంచడంలో ఇంకుడు గుంతలు ప్రధానం

**-రంగారెడ్డి అడిషనల్ డిఆర్‌డిఓ నీరజారెడ్డి**



అడిషనల్ డిఆర్‌డిఓ నీరజారెడ్డి, అధికారులతో కలిసి ఇంకుడు గుంతలు పరిశీలిస్తున్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి

**కడ్తాల్, జులై 19 ప్రభాతవార్త :**
భూగర్భ జలాలను వృద్ధి చేయడంలో ఇంకుడు గుంతలు ఎంతో దోహదపడతాయని రంగారెడ్డి జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ నీరాజరెడ్డి తెలిపారు. వర్షపు నీటిని వృధాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతలలోనికి చేర్చగలిగితే భూగర్భ జలమట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయని, ప్రతి గ్రామ పంచాయతీలో వీలైనన్ని ఎక్కువ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే విధంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులను ప్రోత్సహించాలని సూచించారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం క్లస్టర్ ఏపీడీ సక్రియనాయక్, ఎంపిడిఓ రామకృష్ణ, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డితో కలిసి గ్రామంలో నిర్మించబడిన టేలెంట్ ఇంకుడు గుంతలను పరిశీలించారు. టేలెంట్ ఇంకుడు గుంతల వలన వ్యర్థాలు కుంటలలో కలవకుండా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అదేవిధంగా స్వచ్ఛసర్వేక్షన్ 2023లో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఆరుబయట, అనుకూలమైన స్థలాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, కమ్యూనిటీ, కామన్, వర్టికల్, మ్యాజిక్ ఇంకుడు గుంతలు నిర్మించుకోవడానికి అయ్యే నిర్మాణపు ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఓ అంజయ్య, టిఎ సద్గుణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకటేష్‌కు బెస్ట్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ అవార్డు



స్టీఫెన్ రవీంద్ర చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్ఐ వెంకటేష్

**తలకొండపల్లి జూలై19,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జరిగిన మర్డర్ కేసు ఛేదించి నేరస్తులను అరెస్టు చేసినందుకు వర్టికల్‌లో భాగంగా బుధవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో తలకొండపల్లి ఎస్ఐ వెంకటేష్‌కు బెస్ట్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా అవార్డు రావడం జరిగింది.ఆ అవార్డును కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర చేతుల మీదుగా అందుకున్నాడు.ఈ సందర్భంగా శంషాబాద్ డిసిపి,షాద్‌నగర్ ఏసీపి,ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ వెంకటేష్ యాదవ్‌లు అభినందించారు.

## రైతుల పంట వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి సూచన**

**చేవెళ్ల, జూలై 19, ప్రభాతవార్త**
రైతులు పండిస్తున్న పంటల వివరాలు అన్‌లైన్ పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి సూంచారు. బుధవారం చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో వానకాలం సీజన్‌లో పంటన నమోదు ప్రక్రియను, పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులందరూ పంటలను అన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు పండించాల్సిన పంటల వివరాలను అందించాల్సిన బాద్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. పంటల సంరక్షణకు తీసుకుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి తులసీ, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆలూరులో పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి



ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కార్మికులు



మండల పరిషత్ కార్యాలయం ఎదుట వర్షంలోనే సమ్మె కొనసాగిస్తున్న జిపి కార్మికులు



చౌదరిగూడలో ర్యాలి నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు

# కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**షాబాద్ మండల కేంద్రంలో**

**షాబాద్, జూలై 19, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెల 14వ రోజుకు చేరుకుంది. షాబాద్ ఎంపీడీవో కార్యాలయం ముందు బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.... జోరు వాన కురుస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు మాత్రం సమ్మెలో పాల్గొంటూ ప్రభుత్వంపై పోరాటం చేస్తూ తమ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ కలి ్పంచాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికు లందరిని పర్మినెంట్ చేయాలని, 51జీవో రద్దు చేయాలని, మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు, జులై 19, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి బాధాకరమని ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకుని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. డిమాండ్‌ల సాద నకోసం పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె బుదవారం నాటికి 14 వరోజుకు చేరుకుంది. భారీ వర్షంలోను వివిద గ్రామాలనుండి తరలి వచ్చిన పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన ధీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతు ప్రాణాలను పనంగా పెట్టి పంచాయతీ కార్మికులు గ్రామాలలో పారిశుద్య చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం ప్రారంభమయ్యే వీరి విదులు సాయంత్రం పొద్దుపోయే వరకు కొనసాగుతాయన్నారు. గ్రామాలను పరిశుబ్రంగా ఉంచడం, మొక్కలను పెంచడం, కార్యాలయాలను పాఠశాలలను శుబ్రం చేయడం, దేవాలయాలవద్ద పరిశుబ్రంచేయడం వీది వాడ రోడ్ల ను పరిశుబ్రంగా ఉంచడంతో పాటు మురుగు కాల్వలను శుబ్ర పర్చడం బ్లీచింగ్ చేయడం, వంటి అనేక కార్యనక్రమాలతో పంచాయతీ కార్మికులు ప్రభుత్వం ఉద్యోగులకన్నా ఎక్కువ ప్రజా సేవలో పాల్గొనడం జరుగుతుం దన్నారు. వీరికి దినసరి కూలికన్నా తక్కువ జీవన భృతి అందుతుందని అనే క అరోగ్య సమస్యలతో సతమతం కావలసి వస్తుందని వీరి వచ్చే అదాయం వీరి కుటుంబాలను పోషించుకోలేని పరిస్తితులు ఉన్నాయన్నారు. ఈ పరిస్తి తులను అదికమిస్తునే ఏనాటికైనా న్యాయం జరుగకపోతుందా అని ఎదురు చూస్తు బాద్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే కార్మికుల కష్టాలు తీరుతాయని సరైన న్యాయం జరుగుతుందని అశించిన కార్మికులకు కష్టాలు పెరిగాయి తప్పితే న్యాయం జరుగలేదని వాపోయారు. కరోనా కష్టకాలంలో పారిశుద్య కార్మికులను దేవుల్లుగా కీర్తించిన వారు రెండు వారాలుగా డిమాండ్‌ల సాదనకోసం వీదినపడి నిరసన తెలుపుతుంటే పట్టించుకునే నాదుడు కనిపించడం లేదని అవేదన వ్యక్తం చేశారు. పాలకుల మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయిందని ఇప్పటికైనా పంచాయతీ కార్మికులు వేతలను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని బుట్టి బాలరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ప్రతినిదులు బాలరాజ్‌గౌడ్, టి మహేష్, యం దశరథ, యాదమ్మ, వెంకటమ్మ, శాంతమ్మ, కిష్టమ్మ, భారతమ్మ, సత్తమ్మ, పద్మ, చెన్నమ్మ, యాదమ్మ, ప్రభావతి.తో పాటు అయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో...**

**జిల్లెడు చౌదరిగూడ, జులై 19,(ప్రభాతవార్త):** కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం 14 రోజు సమ్మెలో బాగంగా చౌదరిగూడెంలో ర్యాలి నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పాండురంగం కార్మికులను హెచ్చరించడం సరికాదన్నారు. రోజువారి కూలీ 600 ఇస్తున్నామని చెప్పడం కాదు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యకమ్రంలో గోపాల్, రమేష్, కార్మికులు పాలమ్మ, జంగయ్య,పాపయ్య, రత్నయ్య, వీరేష్, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బాటలో జెవిఆర్ అడుగులు

**-అన్నివర్గాలకు సమన్యాయం**
**-హామ్లెట్ గ్రామంలో ప్రగతి కాంతులు**

**నందిగామ జూలై19,ప్రభాతవార్త :**
నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నారని సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిపై జనం ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.సర్పంచ్‌గా గెలిచిన నాలుగేళ్లలో వినూత్నమైన విప్లవాత్మక మార్పులతో పాలన సాగించడాన్ని అద్భుతమంటున్నారు.నందిగామ గ్రామపంచాయతీలోని చంద్రాయన్‌గూడ, పిట్టెలగూడెం,అంతిరెడ్డిగూడ,జంగోనిగూడ,బండకుంట తండా,పెద గుట్ట తండాలతో పాటు అయ్యప్ప నగర్ కాలనీలో ప్రగతికి బాటలు వేసి అన్ని మౌలిక సౌకర్యాలతో తీర్చిదిద్దారనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.. ఎళవేళలా నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు వెన్నంటే ఉన్న జెవిఆర్‌కు పెద్దాయనతో మంచి సంబం దాలుండడంతో నందిగామ మండల కేంద్రానికి సుగగమైయింది.ప్రతి పని కార్యరూపం దాల్చడానికి జెడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌తో చర్చలు జరపడం,గ్రామపంచాయతీ పాలకవర్గంతో సమావేశమై తీర్మానం చేయడంతో నందిగామ గ్రామ సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనించడంలో సర్పంచ్ తనదైన శైలిలో ముద్రవేసుకున్నారు.పైరవీలు,డబ్బు,సంపాదన కంటే ప్రజలతో మమేకమై కుల,మత,బేధాలు లేకుండా అందరికి సమన్యాయం చేస్తూ సమస్యల పరిష్కారంలో ముందుంటారు.మేజర్ గ్రామపంచాయతీ అయిన నందిగామ మండల కేంద్రంలో యనబై శాతం సిమెంట్ రోడ్డు,అండర్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటు,మంచినీటి బోరుబావులకు మోటర్లు బిగింపు,హరితహారంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించే విధానం తడిపోడి చెత్త వేరు చేసి ట్రాక్టర్ల ద్వా



బండకుంట తండాలో మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశీలిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

రా తరలించడం వంటివి కాకుండా గుడులకు ,బడులకు ప్రాముఖ్యతనిచ్చి అభివృద్ధికి దిక్సూచిగా నిలిచారు.గిరిజన తండాలకు అత్యంత ప్రాధాన్యత ఇసూనత మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం,మురుగు కాల్వల నిర్మాణం,తండాలోనే రేషన్ దుకాణం ప్రారంభించారు.సిఎం కెసిఆర్ సర్కారు అమలు పరుస్తున్న అభివృద్ధి-సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందజేయడంలో జెవిఆర్ సఫలీకృతులై ఎమ్మెల్యే చెతమెప్పులు పొందారు.నందిగామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అవగాహన లేని నాయకుడు రేవంత్ రెడ్డి : ఎమ్మెల్యే



కేరెల్లి రైతు వేదికలో రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**-రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రజలు,రైతులు ఆలోచించాలి**
**-నకిలీ విత్తనాల ఉత్పత్తులపై ఉక్కుపాదం**
**-రైతుల సంక్షేమం కోరుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్**

**ధారూర్ జూలై19,ప్రభాతవార్త :**
రైతుల పట్ల అవగాహన లేని నాయకుడు రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి,మున్నూరు సోమారం, నాగసముందర్,ధారూర్ రైతు వేదికలలో నిర్వహించిన రైతుల సమావేశాల్లో బుధవారం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు...కాంగ్రెస్ పార్టీ రైతులను ప్రజలను ముంచే ప్రయత్నం చేస్తుందని అన్నారు.సిఎం కెసిఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటుంటే,కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్,టిడిపి పాలనలో కరెంటు లేక రైతులు అరిగోసపడ్డారని స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు,నాణ్యమైన నిరంతరం కరెంట్ సరఫరాతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్లీ చీకట్లోకి నెట్టేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది అన్నారు.రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలు రైతులు ఆలోచించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు రామ్ రెడ్డి,జడ్పిటిసి సుజాత ,వేణుగోపాల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సత్యానారాయణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి,మండల రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,అంజయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్,విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శశాంక్ ,లచ్చయ్య,కావలి అంజయ్య,యాత్ర గౌడ్,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి సన్నిధిలో వేలంపాట

**కొమురవెల్లి, జూలై 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికా ర్జున స్వామి దేవాలయంలో బుధవారం ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు. స్వామి వారికి మొక్కుబడిగా వచ్చిన బట్టలు, ఒడి బియ్యం, పసుపు వేలం పాటను రూ.56 లక్షల 15 వేలకు వేలంపాట పాడి సిల్వేరు కనకమల్లేశం దక్కించు కున్నారని తెలిపారు. అలాగే కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడానికి రూ. 32 లక్షల 15 వేలకు వేలంపాట పాడి జైన నరేష్ దక్కించు కున్నట్లు తెలిపారు. అలాగే స్వామివారికి నిత్య పువ్వులు, దండలు, సరఫరా చేయడానికి, కూరగాయాలు సరఫరాచేయడానికి వేలంపాటలు నిర్వహించినట్లు వివ రించారు. పాలు,పెరుగు సరఫరా చేయడానికి, స్వామివారి సన్నిధికి విఐపిలు, పండగలకు ఫొటోలు తీయడానికి వేలంపాటలు నిర్వహించనట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి సిద్దప్ప, ఏఈవో అంజయ్య, ఆలయ సూపరింటెం డెంట్ నీల శేఖర్, డైరెక్టర్లు సౌజన్యరెడ్డి, రఘు వీరారెడ్డి పాల్గొన్నారు. కాగా తలనీలాలు సరైన వేలంపాట రానందున వాయిదా వేసినట్లు చెప్పారు.

## వర్షంలోనూ ఆగని జిపి కార్మికుల సమ్మె

**జగదేవ్‌పూర్, జూలై 19 (ప్రభాతవార్త):** రెండు మూడు రోజులుగా కురు స్తున్న వర్షాలను సైతం లెక్క చేయకుండా గ్రామపంచాయతీ కార్మికులు వానలోనే తడుస్తూ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నారు. బుధవా రం జగదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెను వర్షంలోనే కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు యాదగిరి, కనకవ్వ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, 30 శాతం పిఆర్‌సిని అమలుచేస్తూ కనీస వేతనం రూ. 19 వేలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు.సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు బాలయ్య, మైసయ్య, దేవదానం, నాగరాజు, మల్లేశ్, రేణుక, రవి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం మిషన్ల పనితీరుపై ఓటర్లకు అవగాహన

**హుస్నాబాద్ రూరల్, జూలై 19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం లోని మీర్జాపూర్, బల్లునాయక్ తండా, వంగరామయ్యపల్లి గ్రామాలతో పాటు మీర్జాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో బుధవారం ఆసుపత్రి లో పనిచేసే సిబ్బంది, చికిత్సకు వచ్చిన రోగులకు గిరిదావర్ సుహాని ఆధ్వ ర్యంలో ఈవిఎంమిషన్ల పనితీరుతోపాటు ఓటువేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరక హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కరీం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు లావుడ్య స్వరూపలింగానాయక్, బత్తిని సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

**వినియోగదారులకు అవసరమైనవి అందించడమే లక్ష్యం**

శామీర్‌పేట జూలై19,ప్రభాతవార్త : శామ్‌సంగ్ కొత్త ఫోల్డబుల్ పరికరాలను జూలై26న తన అన్‌ప్యాక్ట్ ఈవెంట్లో ప్రకటించనుంది.మానవుల నుంచి పొందిన ప్రేరణలో భవిష్యత్తును సృష్టించడం మా క్రియేషన్‌లు మీ గురించి వినియోగదారుని గురించి లోతైన అవగాహనతో రూపొందించవబడ్డాయని,వినియోగదారు కేంద్రీకృత విధానం భవిష్యత్తుకు కీలకమని మేము తీరుగులేని నమ్మకాన్ని కలిగి ఉన్నామని మా ఉత్పత్తులు తప్పనిసరిగా అవసరమైనవి,వినూత్నమైనవి,శ్రావ్యంగా ఉంటాయని శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ ఎంఎక్స్ బిజినెస్ అధ్యక్షుడు మరియు హెడ్ డాక్టర్ టిఎం రోహ్ పేర్కొన్నారు.

## ఎంసిపల్లిలో కాంగ్రెస్‌పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



ఎంసీ పల్లిలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న నీరజ్‌గౌడ్ తదితరులు

**శామీర్‌పేట్, జూలై 19, ప్రభాతవార్త:**
మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మూడుచింతలపల్లిలో బుధవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నీరజ్‌గౌడ్‌తో పాటు నాయకులు ఆపార్టీ కి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి సాయిగౌడ్, హరిబాబు, శ్రీకాంత్, రాజు, సాయి, ఓంకార్, రజనీకాంత్, చింటూ, రాజేశ్, టింకు, సలీం, కాసీం, ఉస్మాన్, షరీఫ్, ఖాసీం, సల్మాన్, నాజర్, లడ్డు, టిల్లు, అస్మత్, హైదర్, కిరణ్, రాకేశ్, నరేశ్, కరుణాకర్, సతీష్, అంకిత్, సిద్ధు, రాజు, మహేశ్, సాయి, అజయ్‌చారీలు చేరగా మంత్రి వారికి గులాబి కండువాలు కపా ్పరు.

**..కేశవాపూర్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక..**

కేశవాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రంగపురం పోచమ్మ, వార్డుసభ్యులు తిమ్మాపూర్ గణేశ్‌తో పాటు రంగాపూరం కుమార్, మలక్‌పేట్ కృష్ణారెడ్డి, వెంకటేశ్, మల్లయ్య, నరసింహులు 30 మంది దాకా మంత్రి మల్లారెడ్డి సమక్షంలో అధికారపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బీఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, ఎంసీ పల్లి ఎంపిపి వి.హారిక మురళీ గౌడ్, డిసిఎంఎస్ వైఎస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, కార్యదర్శి అనిల్‌రెడ్డి, మేడ్చల్ ఎంఎంసీ వైఎస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి సన్నిధిలో వేలంపాట

**కొమురవెల్లి, జూలై 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు. స్వామి వారికి మొక్కుబడిగా వచ్చిన బట్టలు, ఒడి బియ్యం, పసుపు వేలం పాటను రూ.56 లక్షల 15 వేలకు వేలంపాట పాడి సిల్వేరు కనకమల్లేశం దక్కించు కున్నారని తెలిపారు. అలాగే కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవ డానికి రూ. 32 లక్షల 15 వేలకు వేలంపాట పాడి జైన నరేష్ దక్కించు కున్నట్లు తెలిపారు. అలాగే స్వామివారికి నిత్య పువ్వులు, దండలు, సరఫ రా చేయ డానికి, కూరగాయాలు సరఫరాచేయడానికి వేలంపాటలు నిర్వ హించినట్లు వివ రించారు. పాలు,పెరుగు సరఫరా చేయడానికి, స్వామివారి సన్నిధికి విఐపిలు, పండగలకు ఫొటోలు తీయడానికి వేలంపాటలు నిర్వహిం చనట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి సిద్దప్ప, ఏఈవో అంజయ్య పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి : తాండ్ర రవీందర్

**యాచారం, జూలై 19 ప్రభాతవార్త**
ఈ నెల 20న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాటసింగారంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర గల అసంపూర్తిగా కట్టినటువంటి డబుల్ బెడ్‌రూ మ్ ఇళ్ల పరిశీలించడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వస్తున్నందున మండలం నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు.

## కమ్మదనం వద్ద రోడ్డు ప్రమాదం...

**- యువకుడి అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు**

**- తాను మరణించిన మరో 4 కుటుంబాల్లో ఆనందం నింపిన ఆనంద్**

**షాద్‌నగర్, జూలై 19, (ప్రభాతవార్త) :** మానవత్వానికి ప్రతి రూపం... తాను మరణిస్తూ... మరో నలుగురికి జీవితాన్ని ఇచ్చిన గొప్ప యువకుడు... తాను వెళ్తూ వెళ్తూ ఇతరుల ప్రాణాలు నిలబెడుతున్నాడు.... తన ప్రాణదానంతో మరో 4 కుటుంబాల్లో ఆనందం నింపుతున్నాడు ఆనంద్...

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన కె.ఆనంద్ అనే యువకుడు సోమవారం రాత్రి షాద్‌నగర్ నుంచి సొంతగ్రామమైన పాపిరెడ్డిగూడ గ్రామానికి తన ద్విచక్రవాహనంపై వెళ్తూ కమ్మదనం గ్రామ శివారులోని గురుకుల పాఠశాల సమీపంలో గల మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటీనా ఆనంద్‌ను సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. గత రెండు రోజులుగా చికి త్స పొందుతున్న ఆనంద్ బుధవారం వైద్యానికి స్పందించకపోవడంతో తెల్ల వారుజామున బ్రైయిన్ డేడ్‌గా వైద్యులు ధృవీకరించి కుటుంబ సభ్యులకు తెలిపారు.

**అవయవ దానంతో ఆనందం నింపిన ఆనంద్...**

రోడ్డు ప్రమాదానికి గురైన ఆనంద్ బ్రైయిన్ డేడ్‌గా మరణించడంతో వైద్యులు యువకుడి అవయవ దానాలకు కుటుంబ సభ్యులను ఒప్పించారు. దీంతో బుధవారం ఆనంద్ అవయవధానాలు చేసి మరో నలుగురి ప్రాణదాత నిలిచాడు. తాను వెళ్తూ వెళ్తూ ఇతరులను బ్రతికించిన ఆనంద్ కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని ఎంత కొనియాడిన తక్కువే అవుతుంది. తమ కుమారుడు మరణించి బాధతప్త హృదయాలతో విలపిస్తున్న మరో నాలుగు కుటుంబాల్లో ఆనందం నింపడం కోసం ఆనంద్ అవయవ దానాలకు అతని కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. ఆనంద్ ప్రాణదానం వెలకట్టలేనిది. తాను చనిపోయిన మరో నాలుగు కుటుంబాల్లో వెలుగులు నింపుతూ వారి ఆనందాల్లో ఆనందం నింపుతున్నాడు ఈ ఆనంద్. ఏది ఏమైనా ఆనంద్ ఇలా అర్థంతరంగా మరణించడం చాలా బాధాకరమైన విషయం.

## కాంగ్రెస్ కార్యకర్తలకు ఆర్థిక సాయం



**చౌడాపూర్ జూలై19,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని లింగన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గూడేపు అంజమ్మ మరణించిన వార్త తెలుసుకుని పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో స్థానిక మండల నాయకులచే వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,కొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మన్యం,నారాయణ, రమేష్, అంజు నాయక్,కర్నె శ్రీనివాస్,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో పాడి ఆవు మృతి



కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఆవు దృశ్యం

**తలకొండపల్లి జూలై19,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో రైతు కొప్పు మహేష్‌కు చెందిన పాడి ఆవు కరెంట్ షాక్‌తో మృతి చెందాడంతో విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ వెంకట్రాం రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...రైతును అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు.అనంతరం 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, జూలై 19, ప్రభాతవార్త :** సిద్దిపేట నూతన ఏసీపీగా కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డిని సీపీ అభి నందించారు.సురేందర్‌రెడ్డి 1998లో ఎస్ఐగా పోలీసుశాఖలో చేరి ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేశారు. 2010లో సీఐగా పదోన్నతి పొంది మెదక్, మహబూబ్‌నగర్, సంగారెడ్డిజిల్లాల్లో పనిచేశారు. ఇటీవల పదోన్నతి పొంది సిద్దిపేట నూతన ఏసీపీగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అం దిస్తానన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి తనకు తెలియ జేయాలన్నారు. శాంతిభద్రతల కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు సహరించా లన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సేవలు అందిస్తానని తెలిపారు.

## వరద ముంపు సమస్యకు పరిష్కారానికి సివరేజ్ పైపులైను: మంత్రి తలసాని



బ్రాహ్మణవాడీలో 13లక్షలతో చేపట్టనున్న సీవరేజ్ పైప్‌లైన్ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తలసాని

బేగంపేట జులై 19,ప్రభాతవార్త : బేగంపేట వాసులు ఎన్నో సంవత్సరాల వరద ముంపు సమస్య పరిష్కరించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య.పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.బుధవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బేగంపేట డివిజన్ పరిధిలోని కట్టెల మండీలో రూ 8.50లక్షల రూపాయల వ్యయంతో, బ్రాహ్మణవాడీలో రూ 13లక్షల రూపాయల వ్యయంతో సీవరేజ్ పైప్‌లైన్ పనులను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా వికార్ నగర్ లో స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,అధికారులను ఆదేశించారు. సీవరేజ్, వాటర్ లైన్ పనులన్నీ త్వరిత గతిన పూర్తి చేయాలని,అధికారులను ఆదేశించారు. తదనంతరం అన్ని రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం బ్రాహ్మణవాడీలో పనులు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అన్ని లైన్లలో సీవరేజ్‌లైన్ పనులు చేపడుతున్నామని ఈ పనులు పూర్తయిన అనంతరం రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్థానికులకు వివరించారు.50 సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలు వరద నీటి ముంపుతో పడుతున్న గోసను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో తీర్చినట్లు చెప్పారు.సమగ్ర నాలా అభివృద్ధి కార్యక్రమం 45కోట్ల రూపాయల వ్యయంతో బేగంపేట నాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి,జోనల్ కమీషనర్ రవికిరణ్,ఈఈ సుదర్శన్,వాటర్‌వర్క్స్ సీజీఎమ్ ప్రభు, మేనేజర్ శశాంక్,శానిటరీ డీఈ శ్రీనివాస్,ఎలక్ట్రికల్ డీఈ సుధీర్, స్ట్రీట్ లైట్ ఏఈ భరత్,బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి,నరేందర్‌రావు, శేఖర్, అఖిల్, అరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సాగిన అమ్మవార్ల ఘటం ఊరేగింపు

**ఆకట్టుకున్న పోతురాజులు, శివసత్తులు, కళాకారుల నృత్యాలు**



హైదర్షాకోట్ గ్రామంలో అమ్మవార్లకు ఘటాన్ని సమర్పించేందుకు తీసుకెళ్తున్న గ్రామ పెద్దలు, భక్తుల దృశ్యం

నార్సింగి, జూలై 19 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో మంగళవారం రాత్రి అమ్మవార్ల ఘటం ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. డప్పుల దర్వుకు అనుగుణంగా పోతురాజులు, కేరళ కళాకారులు చేసిన నృత్యాలు, శివసత్తుల పూనకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దారి పొడువునా ప్రజలు ఘటానికి నీళ్ల సాక పట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10.గంటల వరకు సాగిన ఘటం ఊరేగింపు కార్యక్రమాన్ని చూసేందుకు వందలాది మంది భక్తులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పుర ప్రముఖులు కడారి జనార్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాంబాబుగౌడ్, బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ యాదిరెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదం, పుర ప్రముఖుల సహకారంతోనే ఈ సంవత్సరం బోనాలు, ఘటాల ఊరేగింపు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించామన్నారు. గ్రామ ప్రజలందరిని అంటు వ్యాధుల నుంచి కాపాడాలని, చేపట్టిన కార్యక్రమాలలో విజయం వరిం చేలా చూడాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిం చామన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు మల్లారెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లేష్ యాదవ్, కుమార్ యాదవ్, సదానంద్‌గౌడ్, నాగేష్, సంజీవ్ రెడ్డి, దశరథ్, అర్జున్ యాదవ్, సంతోష్ పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ సర్కిల్ జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్‌గా సుధాంశ్



సికింద్రాబాద్, జూలై 19 ప్రభాతవార్త : జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎన్. సుధాంశ్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని సర్కిల్ 21 చందానగర్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహించి సికింద్రాబాద్ సర్కిల్‌కు బదిలీ ఆయ్యారు. సికింద్రాబాద్ సిర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహించిన దశరథ్ ఎల్‌బీనగర్‌కు బదిలీ అయ్యారు. బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చందానగర్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. కాగా ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ పరిధిలోని కాప్రా సర్కిల్‌లో విధులు నిర్వ హించిన ఎన్. శంకర్ బేగంపేట్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు.

## గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్‌గా మల్లయ్య



గాజులరామారం మున్సిపల్ సర్కిల్ ఉపకమిషనర్‌గా నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించిన మల్లయ్యను సత్కరిస్తున్న సర్కిల్ అధికారుల బృందం

కుత్బుల్లాపూర్, జూలై 19 ప్రభాతవార్త : గ్రేటర్ హదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గాజుల రామారం సర్కిల్ (26) ఉపకమిషనర్‌గా మల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఉపకమిషనర్‌గా పని చేసిన ప్రశాంతి గ్రేటర్‌లోని ఖైరతాబాద్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని శేరిలింగంపల్లిలో జాయింట్ కమిషనర్‌గా పదవీబాధ్యతలు నిర్వహించిన మల్లయ్యను గాజులరామారం సర్కిల్‌ఉపకమిషర్‌గా నియమించారు. ఈసందర్భంగా బుధవారం సర్కిల్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్లయ్య ను ఘనంగా సత్కరించారు. గాజులరామారం అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, సూపరింటెండెంట్‌లు కె.జవహర్‌లాల్, హరిబాబు, టాక్స్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, రెవెన్యూ విభాగం అధికారి రాజశేఖర్ తదితరులతోపాటు సిబ్బంది నూతన కమిషనర్ మల్లయ్యను శాలువాలతో సత్కరించారు.

## బోనాల జాతరకు హాజరు కావాలి : ముప్పిడి గోపాల్



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బోనాల జాతర ఆహ్వానపత్రికను అందజేస్తున్న ముప్పిడి గోపాల్ తదితరులు

కంటోన్మెంట్, జూలై 19 ప్రభాతవార్త: ఆషాడమాసం బోనాల జాతర మహోత్సవాలను పురస్కరిం చుకొని ఈ నెల 23,24 తేదీల్లో అన్నా నగర్, బాలంరాయి ప్రాంతాల్లో ప్రసిద్ధిగాంచిన శ్రీ దేవీ దండుమారెమ్మ దేవాలయంలో జరగనున్న బోనాల జాతర మహోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ ఈఓ శ్రీనివాస్ శర్మ,టిడిపి నేత, ఆలయ అబివృద్ధి కమిటీ చైర్మన్ ముప్పిడి గోపాల్, ప్రతినిధులు రమేశ్, ఉమేశ్, గోపాల్,ధర్మేందర్, మల్లేశ్, వినోద్‌లు కలిసి మంత్రికి ఆహ్వానపత్రికను అందజేశారు.

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న జిల్లా కలెక్టర్ అనుదీప్**

హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దూరి శెట్టి బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మంత్రి తలసాని కలెక్టర్ అనుదీప్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్, రాజ్యసభ సభ్యులు లింగయ్య యాదవ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లను మంత్రి తలసాని కలెక్టర్‌కు పరిచయం చేయించారు.

## నులిపురుగులను నిర్మూలిద్దాం, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడదాం

**సుల్తాన్‌బజార్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి**



నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, మెడికల్ ఉద్యోగులు

హైదరాబాద్, జులై 19 ప్రభాతవార్త: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సుల్తాన్‌బజార్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ భారత్ ఉద్యోగులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ చెప్పల్ బజార్, లాల్‌బహుదూర్ స్కూల్, గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్, సుల్తాన్‌బజార్ తదితర ప్రాంతాలలో జరిగింది. ఈ ర్యాలీని స్థానిక కార్పొరేటర్ ఉమారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల జరిగే ప్రమాదాలు, నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రతల గురించి ర్యాలీలోనూ, పాఠశాలల్లో విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం తల్లిదండ్రులు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ వేయించాలని, 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులిపురుగుల నిర్మూలనకు ట్యాబ్లెట్‌లు అన్ని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచితంగా పంపిణి చేస్తారని, ఈరోజు పిల్లలందరూ ట్యాబ్లెట్‌లు వేసుకోవాలని ఆయన సూచించారు.

## జాతీయ, అంతర్జాతీయంగా బిజినెస్ లాజిస్టిక్ కోర్సుకు అవకాశాలు

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ డాక్టర్ మహమూద్**



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జి.వినోద్, డాక్టర్ మహమూద్, ఓయు, కాకతీయ వర్సిటీల రిజిస్ట్రార్‌లు ఆచార్య లక్ష్మినారాయణ, ఆచార్య కృష్ణారావు

చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త: జాతీయ, అంతర్జాతీయంగా బిజినెస్ లాజిస్టిక్ కోర్సు నేర్చుకోవడం ద్వారా విస్తృతమైన అవకాశాలు లభించే అవకాశం మెండుగా ఉంటాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ డాక్టర్ మహమూద్ అన్నారు. ముఖ్యంగా వివిధ పరిశ్రమలలో బిజినెంట్ మేనేజ్‌మెంట్ రంగంలో దేశంలో విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చని అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో బిజినెస్ లాజిస్టిక్ కోర్సుకు సంబంధించి అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసే కార్యక్రమం కళాశాల కార్యదర్శి, మాజీ మంత్రి జి.వినోద్ సమక్షంలో జరిగింది. లాజిస్టిక్స్ అసోసియేషన్ అసోసియేషన్స్, స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ, మహాత్మగాంధీ వర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కొత్త కోర్సులను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో ప్రవేశపెట్టబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ డాక్టర్ మహమూద్, జాయింట్ డైరెక్టర్‌లు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ యాదగిరిల సమక్షంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, మహాత్మగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్స్ ఆచార్య పి.లక్ష్మినారాయణ, ఆచార్య కృష్ణారావుల మధ్య లాజిస్టిక్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సభ్యుడు(విద్యా కార్యక్రమాలు) విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.గణేశన్ కుదుర్చుకున్నారు. డాక్టర్ మహమూద్ మాట్లాడుతూ ముఖ్యంగా పరిశ్రమలు విస్తృతంగా వచ్చే అవకాశం ఉంటుందని, గ్లోబల్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, కార్యకలాపాల నిర్వహణ, వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవడం, సాంకేతికత ఏకీకరణ, వ్యవస్థాపకత, కన్సల్టింగ్ అవకాశాలు పుష్కలంగా లభించే అవకాశం ఉంటుందన్నారు.

## ఆటోడ్రైవర్‌లు మహిళల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలి

యూసుఫ్‌గూడ, జూలై 19, ప్రభాతవార్త : బోరబండ ప్రాంతంలో ఆటోడ్రైవర్‌లు మహిళల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని బోరబండ సిఐ కామళ్ళ రవికుమార్ తెలిపారు. సయ్యద్ అల్తాఫ్(24) అనే ఆటో డ్రైవర్ బోరబండలో గత రెండు రోజుల క్రితం ఓ మహిళ ప్రయాణికురాలిని ఆటోలో ఎక్కించుకుని అసభ్యకరంగా ప్రవర్థించాడని ఆ మహిళా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని నిందుతుడికి 8రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని అతన్ని బుధవారం చంచల్‌గూడ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

## రియల్టర్ తిరుపతిరెడ్డి కిడ్నాప్ కట్టు కథే

**అల్వాల్ సిఐ ఉపేందర్ రావు**

అల్వాల్, జూలై 18 ప్రభాతవార్త: బిజెపి నేత రియల్టర్ తిరుపతి రెడ్డి కిడ్నాప్ ఉదంతం అంతా కట్టుదని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ రావు స్పష్టం చేశారు. భూలాదేవీలలో ఉన్న ఒత్తిడిలు నేపథ్యంలో ఆయన అజ్ఞాతంలోకి వెళ్ళాడని తెలిపారు. ఐదు రోజుల తరువాత తిరుపతి రెడ్డి పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు కుటుంబ సభ్యులుతో రావడం జరిగింది. ఎమ్మెల్యే మైనంపల్లి అనుచరులు తనను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని ఆయన మరోసారి ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ కిడ్నాప్ అనేది ఎక్కడా జరగలేదన్నారు. అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి ఆటోలో ఎక్కి ఘట్‌కేసర్ వరకు వెళ్ళినట్లు సీసీ ఫుటేజీలలో స్పష్టంగా ఉందన్నారు. జెల్లీ క్రిష్ణ అనే స్నేహితుడి సహకారంతో అజ్ఞాతంలోకి వెళ్ళాడని తెలిపారు. విజయవాడ విశాఖపట్నం తదితర ప్రాంతాలలో సంచరించానని స్వయంగా ఒప్పుకున్నాడన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటుహక్కు కలిగి ఉండాలి

సికింద్రాబాద్, జూలై 19 ప్రభాతవార్త: ఓటుహక్కు లేనివారు తప్పకుండా తమతమ పేర్లను నమోదు చేసుకోవాలని బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు కోరారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు సనత్‌నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి ఓటుహక్కు నమోదు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కును కలిగి ఉండాలన్నారు. పరుగుల జీవితంలో అనేక మంది ఓటుహక్కును పొందకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారికి ఓటుహక్కును కల్పించుకోవడంలో తాము తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్‌వింగ్ అధ్యక్షుడు కొత్తూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**నార్సింగి ఏసీపీ లక్ష్మీనారాయణ**



నార్సింగి, జూలై 19 ప్రభాతవార్త : శాంతి భద్రతల స్థాపనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నార్సింగి నూతన ఏసీపీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఇన్నాళ్లు ఇక్కడ పని చేసిన రమణాగౌడ్ బదిలీ అవగా, ఆయన స్థానంలో లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు, ప్రజల సహకారంతో ఏ సమస్యనైనా పరిష్కరించగలమన్నారు. ప్రతీ పౌరుడు యూనిఫాం లేని పోలీసేనని తెలిపారు. మీ చుట్టు పక్కల సంఘ విద్రోహ సంఘటనలు జరిగినా, అపరిచిత వ్యక్తులు గాని, అనుమానాస్పద వస్తువులు గాని కనిపిస్తే వెంటనే 100.కు గాని స్థానిక పోలీసు స్టేషన్లకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. మన సమాజం శాంతియుతంగా ఉండేందుకు మనమంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకోవాలన్నారు. ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయంలో పక్కింటి వారికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే విలువైన వస్తువులను బ్యాంకులలో పెట్టి వెళ్లాలని ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు.

## ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిలాలి



శివాజి నగర్‌లో తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న బిజెపి మేడ్చల్ జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్

యూసుఫ్‌గూడ, జూలై 19, ప్రభాతవార్త : బోనాల ఉత్సవాలలో భాగంగా శివాజి నగర్‌లో శ్రీనల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపులో రాధాకృష్ణ నగర్ రామలక్ష్మణ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపులో పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో శ్యామ్‌కుమార్, జమాల్ కుమార్, ప్రవీణ్‌గౌడ్, సునీల్ జావేద్, మహేందర్, కళ్యాణ్, హరికృష్ణ, రామకృష్ణ, విజయ్, భాను, శ్రావణ్, సాయిచందు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్‌లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న విజయ్‌విశ్వ, నర్సింగ్‌రావు తదితరులు

## ఉన్నతాధికారులతో నిజాంపేట మేయర్ సమీక్షా సమావేశం



సమావేశంలో చర్చిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జూలై19 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ఎన్ఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాలపై చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ పెండింగ్ దశలో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని,అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, రోడ్లపై గుంతలు, డ్రైనేజీ, ఎస్ఎన్‌డీపీ నాలా నిర్మాణ పనులు, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ తీగలు,ట్రాన్స్‌ఫార్మర్‌లు, వరద నీటి తొలగింపు పనులు తదితర సమస్యలపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎన్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐకి ప్రశంసా పత్రాన్ని అందజేసిన పోలీసు అధికారులు



నిజాంపేట్,జూలై19 ప్రభాత వార్త: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి మెరుగైన సేవలు అందిస్తున్న పేట్‌బషీరాబాద్ సీఐ ప్రశాంత్‌కు సైబరాబాద్ కమిషనరేట్ అధికారులు బుధవారం ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరగిన ఓ కార్యక్రమంలో సీపీ స్టీఫెన్ రవీంద్ర సమక్షంలో అడిషనల్ సీపీ మహంతి చేతుల మీదుగా పేట్‌బషీరాబాద్ సీఐ ప్రశాంత్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జోన్ డీసీపీ సందీప్, ఏసీపీ రామలింగరాజు సీఐ ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

**సమస్యలు పరిష్కరిస్తా : లాస్య నందిత**

కంటోన్మెంట్,జూలై 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, మాజీ కార్పొరేటర్ లాస్య నందిత తెలిపారు. బుధవారం 5వ వార్డు గృహ లక్ష్మి కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి ఆలోచన విధానంలో, ఆయన అడుగు జాడల్లో పనిచేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెచ్చినట్లైతే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలకు తావులేకుండా అందరిని కలుపుకొని పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు తేజ్‌పాల్, పనస సంతోష్, వాజిద్,ఉమా శంకర్, అజయ్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కొంతం దీపిక



లోహియ నగర్ ఉప్పలమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జూలై 19 ప్రభాత వార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. బుధవారం మోండా డివిజన్ ఈస్ట్ మారేడ్‌పల్లిలోని లోహియ నగర్ ఉప్పలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మోండా డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ నెల 23న బోనాల జాతర సందర్భంగా డివిజన్‌లోని ఆయా ప్రాం తాల్లో ఉన్న అమ్మవారి దేవాలయాల పరిసర ప్రాంతాల్లో అమ్మవారి దేవాలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు జిహెచ్‌ఎంసి సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకో వాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అగమనం మోదీ సర్కార్ అంతానికే

**ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరిక**

సైఫాబాద్, జులై 19 ప్రభాతవార్త: ఆమ్ ఆద్మీ పార్టీతో సహా దేశంలోని 26 లౌకిక రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ఇండియా కూటమి అగమనం ప్రధాని నరేంద్రమోదీ సర్కార్ అంతానికేనని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. నిరంకుశ అధికార ఎన్‌డిఎను ఎదుర్కొనడానికి 26 ప్రతి పక్ష పార్టీలు 2024 లోక్‌సభ ఎన్నికల్లో తమ ప్రచారానికి ఇండియా కూటమిని ఏర్పాటు చేయడం మైలురాయి నిర్ణయమన్నారు. బిజెపి దుశ్చర్యలను అరికట్టడానికి, మతతత్వం పేరుతో దేశభక్తి ముసుగులో దేశాన్ని ముక్కలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ధంసం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ఇండియా కూటమి పోరాడుతుందని బుదవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డాక్టర్ దిడ్డి సుధాకర్ స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ పౌరులు ప్రశ్నిస్తే అర్బన్ నక్సల్స్ అని దేశద్రోహులని ముద్ర వేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని తిప్పి కొట్టడానికి 26 ప్రతిపక్ష పార్టీలు బెంగూళూరులో సమావేశమైనాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూగర్భ గనులు, రోడ్లు, ఎయిర్‌పోర్టులు, బ్యాంకులు, రైల్వేలు, ఇన్సూరెన్స్, రక్షణ, పోర్టులు తదితర సంస్థలను అధానీ, అంబానీలకు, బడా కార్పొరేట్ సంస్థలకు హోల్‌సేల్‌గా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమ్ముకుంటున్నదన్నారు.

## 20న ఎగ్జిబిషన్ ప్రారంభం

అఫ్జల్‌గంజ్, జూలై 19 ప్రభాతవార్త: క్రియేటివ్ ఆర్ట్స్ సంస్థ ఆద్వర్యంలో "స్టైల్ ఫితారా పేరిట ఈనెల 20వ తేదిన రాంకోఠిలోని కచ్చి భవన్‌లో ఫ్యాషన్,లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌ను తెలంగాణ అదనపు డిజిపి అభిలాష్ బిష్త్,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత ప్రారంభిస్తారని నిర్వాహకులు రమా రాఠి, వైశాలి ఇనాని,మినాల్ సాడా, వినీత్‌బల్దవాలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో ఉంటూ వివిధ రకాల వస్తు, సామాగ్రి ప్రదర్శన, అమ్మకాలకు అవకాశం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పా ట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఎగ్జిబిషన్‌ను రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని క్రియేటివ్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఎకల విద్యాలయానికి ఆర్థిక సహాయం అంద చేస్తామన్నారు.

## 22, 23 తేదీలలో కరీంనగర్‌లో అంగన్‌వాడీల అసోసియేషన్ ద్వితీయ మహాసభలు

సైఫాబాద్, జులై 19 ప్రభాతవార్త: ఈ నెల 22, 23 తేదీలలో కరీంనగర్‌లో జరగనున్న తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఎఐటియుసి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 48 సంవత్సరాల నుంచి అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ విశేషమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఈ మహాసభలలో ముఖ్యఅతిధిగా జాతీయ అంగన్‌వాడీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మాధురిరాజన్‌క్షీరసాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.వి.విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభలలో వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని, 23వ తేదీ భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు.

## ఈటలను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ మహాలక్ష్మీ



ఈటల రాజేందర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్

హైదరాబాద్, జులై 19 ప్రభాతవార్త: బిజెపి ఎన్నకల ప్రచార కమిటికి నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ బుధవారం నాడిక్కడ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజలకు, కార్యకర్తలకు మహాలక్ష్మిరామన్‌గౌడ్ ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, జాకీ, జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా తరలిరాండి

**బిఆర్ఎస్ గండిపేట మండల అధ్యక్షులు నర్సిహ్మా**

నార్సింగి, జూలై 19 ప్రభాతవార్త : శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను గురువారం ఐటీ,పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని ఆ పార్టీ గండిపేట మండల అధ్యక్షులు ఆర్.నర్సిహ్మా పేర్కొన్నారు. విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కిషన్‌రెడ్డిలు హాజరవుతున్న ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు గండిపేట మండలం నుంచి భారీ ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరళి రావాలని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ తీసుకునే ప్రతీ కార్యక్రమాన్ని మనమంతా సైనికుల్లా పనిచేసి విజయవంతం చేద్దామని నర్సిహ్మా పేర్కొన్నారు.

## డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు ఆత్మీయ సత్కారం

చిక్కడపల్లి, జూలై 19 ప్రభాతవార్త: ప్రముఖ సాహితీవేత్త, సినీకవి, దర్శకులు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి వివరించారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జయంతి సందర్భంగా 24న సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దూరదర్శన్ పూర్వ సంచాలకులు డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు పురస్కారాన్ని అందిస్తారని, ఈ కార్యక్రమంలో నేటినిజం పత్రిక ఎడిటర్ బైస దేవదాస్, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు పాల్గొంటారని అన్నారు. 'సినారె సినీరాగాలు' సినీ విభావరిలో ఎంవి.రమణకుమారి నిర్వహణలో గాయనీ గాయకులుకనక, లలిత, శాంతి, శైలజ, పద్మావతి, ఎస్.పద్మ, మోహన కృష్ణ, చంద్రశేఖర్, ప్రభుకుమార్ తదితరులు గానం చేస్తారని అన్నారు.



బోనాల ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం, షాపూర్‌నగర్,కుత్బుల్లాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఫలహార బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి.విశాల్‌గౌడ్

## తొండుపల్లిలో ఘనంగా తొట్టెల ఊరేగింపు



శంషాబాద్ జూలై19,ప్రభాతవార్త :
మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో తొండుపల్లిలో తొట్టెల ,ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు బుక్క శ్రీకాంత్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు ఘటాల ఉత్సవాలు నిర్వహించారు.మహిళలు బస్తీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.కల్లు వేపకొమ్మలు అమ్మవారికి సమర్పించారు.ఓవైపు పోతరాజుల ఊరేగింపు మరోవైపు బోనాలు తలపై ఎత్తుకొని మహిళలు నృత్యాలు చేస్తూ అమ్మవారి ఆలయానికి చేరుకొని నేవైద్యం సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్,స్థానిక మాజీ సర్పంచ్ బుక్క రత్నం,పారేపల్లి అంజయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, స్థానిక నాయకులు సునీలు ,మంద రవి,దర్శన్,బుక్క శివ, రాచమల్ల,నరసింహ,సంజయ్,కిరణ్,మండ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల అండ బిఆర్‌టియు జెండా

**-బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి**



మయోర కంపనీ వద్ద కార్మిక యూనియన్ జెండా ఎగురవేస్తున్న కంపనీ యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

మేడ్చల్, జూలై 19, ప్రభాతవార్త :
కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న బిఆర్‌టియూ వారికి అండగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్, మయోర కంపనీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిదిలో మయోర కంపనీ ముందు బుధవారం బిఆర్‌టియూ జెండాను రాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరించాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కొరకు బిఆర్‌టియూ పోరాటం సాగిస్తూ వారికి అందాల్సిన బెనిఫిట్స్‌ను సాధించేందుకు ముందుండు పోరాటం సాగిస్తున్నదని అన్నారు. మయోరా కంపనీలో కార్మిక యూనియన్ ఏర్పాటు చేయడం అబినందనీయమన్నాడు. ఈ కార్యక్రమంలో కంపనీ కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కార్మిక యూనియన్ ఉపాధ్యక్షులు మల్లేష్, నర్సింహ, మధుసూధన్‌రెడ్డి, ప్రసాద్ రావు, మహేష్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కార్మిక సంఘం నాయకులు శేషాద్రి శ్రీను, వెంకట్రావు, సురేష్, వీరాంజనేయులు, కిషోర్, డిల్లేశ్వర్ రావు, ఫణీంద్ర, సుజిత్‌రెడ్డి, వాసుదేవరావు, నాగార్జున రెడ్డి, ఖాదర్‌వల్లి, రాము, సంతోష్, కుమార్ పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పథకాలు దేశానికే ఆదర్శం

**-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం**



చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

చేవెళ్ల, జూలై 19, ప్రభాతవార్త
సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు.బుదవారం చేవెళ్ళ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. విద్యుత్‌ను రైతులకు ఉచితంగా అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. తెలంగాణలో రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలు అందిస్తున్నామన్నారు. రైతులకు ఉచితంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని విదాలుగా అదుకుంటుంటే ఓర్వలేక ప్రతిపక్షనేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలకు అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌తోపాటు రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలు అందించి ఆదర్శంగా నిలుస్తుంటే అభినందించాల్సిన కాంగ్రెస్ పార్టీనేతలు విమర్శంచడం ఎంత వరకు సమంజసమన్నారు. సిఎం కెసిఆర్ చేసిన అభివృద్దిని చూసి ఒరువటంలేదన్నారు. మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఆధికారంలోకి వస్తుందని, ముడవ సారి సిఎంగా కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం, మాజీ సర్పంచులు రాంచంద్రయ్య, శశికళపాడుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ శంకర్, మాజీ జడ్పీటీసి బాస్కర్, నాయకులు మాణిక్యరెడ్డి ,నర్సింలు, మెసేన్, మహేందర్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, రాజు తదితరులు పాల్గోన్నారు.

## కిరాణా దుకాణం దగ్ధం

బషీరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:
ఓ కిరాణా దుకాణంలో మంటలు చెలరేగి వస్తువులు కలి బూడిదైన సంఘటన మంగళవారం రాత్రి బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్ పల్లి (బి) గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు చాకలి ముకుంద తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే మంగళవారం నాడు వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్ళాడు.రాత్రి 12:30 గంటల సమయంలో కిరాణా దుకాణం (డబ్బా)లో మంటలు చెలరేగి దట్టంగా పొగలు కమ్ముకోవటంతో స్థానికులు గమనించి యజమానికి తెలిపారు. విషయం తెలుసుకున్న వ్యక్తి దుకాణం చేరుకొని గ్రామస్తుల సహాయంతో మందు పిచికారి యంత్రాల సహాయంతో మంటలు ఆర్పివేశారు.దుకాణాం దగ్ధం కావటంతో సుమారుగా మూడు లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నా డు. గత పది సంవత్సరాల నుండి ఈ కిరాణా దుకాణం నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నట్లు బాధితుడి భార్య కంటతడి పెట్టుకుంది.ఈ ఘటనపై బాధితుడు బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



పూర్తిగా కాలిపోయిన కిరాణా దుకాణం డబ్బా

# పోలీసు'బలగం'తో ఎమ్మెల్యే గ్రామాల పర్యటన

**-మున్నూరు సోమారం పర్యటనలో ఎమ్మెల్యేను అడ్డుకోబోయిన కాంగ్రెస్ నాయకులు**
**-అరెస్టు చేసిన పోలీసులు..**



కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ధారూరు,జూలై 19, ప్రభాతవార్త:
ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆనంద్ గ్రామాల్లో పర్యటనలు ముమ్మరం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను త్వరగా చుట్టేయాలని సంకల్పించారు. దీంతో ఎక్కడికి వెళ్ళిన ఎమ్మెల్యే ఆనంద్‌కు నిరసన సెగ తప్పడం లేదు. ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓ వైపు నిరసనలు తెలుపుతుండగా, మరో వైపు సొంత పార్టీలోని అసమ్మతి నాయకుల నుంచి సైతం ఇబ్బందులు తప్పడం లేదు. ఎమ్మెల్యే సొంత మండలమైన ధారూరు మండలం మున్నూరు సోమారం గ్రామంలో రైతు సమావేశానికి బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బయల్దేరారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఎమ్మెల్యేను అడ్డుకుని నిరసన తెలుపాలని భావించారు. విషయం తెలుసుకున్న ధారూరు పోలీసులు నిరసన కారులను గ్రామంలో ఓ చోట ఉంచి కదలనివ్వలేదు. దీంతో కాంగ్రెస్ నాయకులు కోపోద్రిక్తులై ఎమ్మెల్యే కాన్వాయ్ వైపు దూసుకువెళ్ళే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే డౌన్.. డౌన్..ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పరిస్థితి చేయి దాటుతుండటంతో ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో నిరసనకారులను అరెస్టు చేసి ధారూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తమ గ్రామానికి ఎమ్మెల్యే ఏం వెలగ బెట్టారని గ్రామంలో సమావేశం నిర్వహించేందుకు వచ్చారంటూ మండిపడ్డారు. రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్నామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, స్థానిక సబ్ స్టేషన్‌లోని రిజిస్టర్ లో ఎన్ని గంటలు రైతులకు కరెంటు ఇస్తున్నారో రిజిస్టర్ తెరిచి చూసుకోవాలని సూచించారు. కొద్ది పాటి వర్షాలు కురిస్తే చాలు, నాగసముందర్ బ్రిడ్జీ వద్ద రాకపోకలు నిలిచి పోతాయని, దోర్నాల్ బ్రిడ్జీ వద్ద అదే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందని, పింఛన్, రైతు బంధు పథకాలు మినహా ఇస్తే..స్థానిక ఎమ్మెల్యే ఏం నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అభివృద్ధి విషయమై ఎమ్మెల్యేను ప్రశ్నించేందుకు వెళ్తుంటే పోలీసులతో అరెస్టు చేయించడం సరికాదని అన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆనందకు, కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సోమారం ఎంపీటీసీ రవి, ధర్మాపూర్ సర్పంచ్ అనిల్, కాంగ్రెస్ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టుఇప్పలపల్లి సర్పంచ్ గదికి తాళం వేసిన సభ్యులు



సర్పంచ్ గదికి తాళం వేస్తున్న వార్డు సభ్యులు

**-మండల ఏర్పాటుకు సహకరించడం లేదంటూ విమర్శలు**

తలకొండపల్లి జూలై19,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామపంచాయతీ గదికి బుధవారం గ్రామపంచాయతీ సభ్యులు తాళం వేశారు.గత 17 రోజులుగా గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులందరూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు.గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు గ్రామస్థులందరూ జేఏసిగా ఏర్పడి దీక్షలు కొనసాగిస్తున్నారు.మంగళవారం గ్రామపంచాయతీకి చెందిన 11మంది సభ్యులు,ఉప సర్పంచ్ బాలస్వామితో పాటు అందరూ రాజీనామాలు చేసి మంగళవారం మండల అభివృద్ధి అధికారి,మరియు జిల్లా డిపిఓ అధికారులకు అందజేశారు.బుధవారం రాజీనామాలు చేసిన ఉప సర్పంచ్ బాలస్వామితో పాటు 11మంది వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సర్పంచ్ గదికి తాళం వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు మేకం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గట్టుఇప్పలపల్లి మండలం కోసం గ్రామస్థులు అందరి కోరిక మేరకు రిలే నిరాహార దీక్షలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వం పెద్దలు దిగివచ్చేందుకు అందరూ గ్రామపంచాయతీ సభ్యులు,సర్పంచ్ ,ఉప సర్పంచ్,మండల ఉపాధ్యక్ష పదవికి తాను కూడా రాజీనామా చేయనున్నట్లు ఆయన తెలిపారు.గ్రామ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య కూడా తమతో రాజీనామాకు సిద్ధమని తెలిపినప్పటికి ప్రస్తుతం రాజీనామా చేసేందుకు వెనుకడుగు వేస్తున్నాడని ఆయన అన్నారు.గ్రామ ప్రజల కొరకు తమ పదవులు వదులుకోనేందుకు సిద్ధంగా ఉన్నామని గతంలో తెలిపిన ప్రస్తుతం సర్పంచ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తిపరిచారు.ఇప్పటికైనా సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య,తమ పదవికి రాజీనామా చేసి గ్రామ ప్రజల డిమాండ్ మేరకు మండలం ఏర్పాటు కోసం ఉద్యమంలో పాల్గొనాలన్నారు.అనంతరం 17వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు దామోదర్,రేణురెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,పవన్, రమేష్, చెన్నయ్య, మహేష్,కొండల్ ,జంగోజీ లక్ష్మణ్,లక్ష్మిపతి,దైవానందం,నరేందర్,వార్డు సభ్యులు, ఈశ్వరమ్మ,వెంకటమ్మ,సుజాత,విజయలక్ష్మి,యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు బాసటగా యువ పోరాట యాత్ర

**-యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి. డిసిసి అధ్యక్షులు టి.రాంమోహన్‌రెడ్డి

కుల్కచర్ల జూలై19,ప్రభాతవార్త :
నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతమొందించే సమయం ఆసన్నమైందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, డిసిసి అధ్యక్షుడు టి.రాంమోహన్‌రెడ్డి ఆరోపించారు.బుధవారం పరిగి నియోజకవర్గంలో యువ పోరాట బస్సు యాత్రలో బాగంగా డిసిసి అధ్యక్షుడు టి.రాంమోహన్ రెడ్డితో కలిసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు అలమటించిపోతున్నారని వారు చిరుద్యోగులుగా సంతలో కూరగాగాయలు అమ్మే కూలీలుగా మారారని ఆరోపించారు.కూలీనాలి చేసుకుని గంపెడాశతో తాహత్తుకు మించి పిల్లల భవిశ్యత్తును రంగులరాట్నంగా ఊహిస్తూ పస్తులతో కాలం గడుపుతూ చదివించారని ఎన్నో ఆశలతో ఆశయాలతో చదువుకున్న విద్యార్థులు తగిన ఉద్యోగాలు దొరకక కూలీ పని చేయలేక ఇరుగుపొరుగు సూటిపోటి మాటలు భరించలేక ఎంతోమంది గ్రాడ్యుయేట్లు,ఇంజనీర్లు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కోకొల్లలని తెలిపారు.

**కుల్కచర్లలో బిటెక్ విద్యార్థి ఆత్మహత్యపై ఉదాహరణ**

సమావేశం అనంతరం ప్రెస్‌మీట్లో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబమయిన కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన శివాని శ్రీనివాస్ బిటెక్ పూర్తి చేసి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడు.అసలే పేదరికం రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది ఎన్నో ఆశలతో కష్టపడి చదివి ఉన్నత చదువులు చదివాడు.అదే అతనికి శాపంగా మారింది.ఉద్యోగం రాక కుటుంబ పోషణ భారమై పవువుల కాపరిగా మారాడు.అది చూసి ఇరుగు పొరుగు వారు సూటిపోటి మాటలు బరించలేక కుటుంబాన్ని పోశించలేక ఆత్మాభిమానం చంపుకోలేక ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయాడు.ఇటువంటి పరిస్థితి ఇంకొకరికి జరుగకూడదంటే తక్షణ నియామకాలు చేపట్టి నిరుద్యోగులను ఆదుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు,పరిగి సోషల్ మీడియా కన్వీనర్ పడిగెల్ల భీంభాస్కర్,పరిగి నియోజకవర్గ నాయకులు,కుల్కచర్ల మండల నాయకులు అధిక మొత్తంలో హజరయ్యారు.

# అనుమతులు లేకుండా ఇల్లు నిర్మిస్తే చర్యలు తప్పవు



అనుమతులు లేని నిర్మాణంను జెసిబితో తొలగిస్తున్న అధికారులు.

**-సిసి రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ఇంటి నిర్మాణం తొలగించిన డిఎల్‌పిఓ శంకర్‌నాయక్**

పెద్దేముల్,జూలై19,ప్రభాతవార్త :
గ్రామపంచాయతీలలో నూతనంగా ఇండ్ల నిర్మాణం చేపడితే తప్పనిసరిగా గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలని డిఎల్‌పిఓ శంకర్‌నాయక్ అన్నారు. పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామపంచాయతీలో బుధవారం అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన జంగం చంద్రశేఖర్ తన ఇంటిని ప్లాన్‌కు విరుద్ధంగా సిసి రోడ్డుకు అడ్డుగా నిర్మాణం చేపట్టారు.ఈ విషయంలో గ్రామస్తులు గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేయగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందని దీంతో గ్రామ సర్పంచ్ విజయమ్మ,పంచాయతీ కార్యదర్శి సుశీల డిఎల్‌పిఓ శంకర్‌నాయక్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన డిఎల్‌పిఓ గిర్మాపూర్ గ్రామాన్ని బుధవారం సందర్శించి ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు.గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా సిసి రోడ్డుకు అడ్డంగా కట్టిన ఇంటి నిర్మాణాన్ని జెసిబి సహాయంతో తొలంగించారు.గ్రామకంఠంలోఎటువంటి నిర్మాణాలు చేపట్టిన గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలని సూచించారు.అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడితే వాటిని తొలగించడంతోపాటు కేసు నమోదు చేస్తామని డిఎల్‌పిఓ శంకర్‌నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమ్మ,ఎంపిఓ షేక్‌సుష్మ,పంచాయతీ కార్యదర్శి సుశీల,ఉపసర్పంచ్ ఎల్లప్ప,వార్డుసభ్యులుమల్‌రెడ్డి,శివరామ్‌నాయక్,గ్రామస్తులు రాంరెడ్డి,సంధ్య నాయక్,మాణిక్ నాయక్,రాజేందర్‌రెడ్డి, బంటు నర్సిములు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఆర్డిఓగా సాయిరాం బాధ్యతలు స్వీకరణ

**-సచివాలయంకు బదిలైన ఆర్డిఓ వేణుమాధవ రావు**
**-నూతన ఆర్డిఓకు స్వాగతం-బదీలైన ఆర్డిఓకు విడ్కోలు**



నూతన ఆర్డిఓ సాయిరాంకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

చేవెళ్ల, జూలై 19, ప్రభాతవార్త
చేవెళ్ల అర్డిఓగా సాయిరాం బదిలీపై వచ్చారు.నూతనంగా చేవెళ్ల ఆర్డిఓగా సాయిరాం పదవి బాద్యతలను బుదవారం స్వీకరించారు.చేవెళ్ల ఆర్డిఓగా సమర్దవంతంగా పనిచేసిన వేణు మాదవరావు తెలంగాణ సచివాలయంకు సదిలీపై వెల్లారు. మొదక్ ఆర్డిఓగా పనిచేస్తున్న సాయిరాం చేవెళ్ల ఆర్డిఓగా బదిలీపై వచ్చి బాద్యతలు స్వీకరించారు. నూతనంగా బాద్యతలు చేపట్టిన ఆర్డిఓ సాయిరాంకు స్వాగతం పలుకుతూ బదిలీపై వెళ్లిన వేణుమాదవరావుకు పుష్పగుచ్చాలతో వీడ్కోలును చేవెళ్ల మండల డిప్యూటి తహసీల్దార్ రాజశేఖర్,సీనియర్ అసిస్టెంట్ రోజా,కార్యాలయ డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ ఆసిస్టెంట్ సరిత, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, కార్యాలయ సిబ్బంది క్రిష్ణా, దయాకర్ తదితరులు పలికారు.

## గ్రామపంచాయతీ ముందు కార్మికుల నిరసన

ధారుర్ జూలై19,ప్రభాతవార్త :
మండల పరిధిలోని నాగారం గ్రామపంచాయతీ ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరసన చేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం కార్మికుల పట్ల దున్నపోతు మీద వాన పడినట్లుగా వ్యవహరిస్తూ పంచాయతీ కార్మికులతో అనునిత్యం వెట్టి చాకిరి చేయించుకుంటూ కనీస వేతనం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య,గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు మల్లేశం,బోనాయ్య,శ్రీశైలం,అంజయ్య,కెవిపిఎస్ మండల కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామపంచాయతీ కార్మికులు

## గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా కార్మికసంఘం నాయకులు



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొన్న నాయకులు.

బొంరాస్‌పేట్,జూలై19,ప్రభాతవార్త :
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో 14వ రోజు గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా జిల్లా వ్యవసాయ కార్మికసంఘం నాయకులు వెంకటయ్య,ఎస్సి,ఎస్‌టీ,బిసి,మైనార్టీ హక్కుల పోరాట సమితి నాయకులు చంద్రయ్య సమ్మెలో పాల్గొన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె ఉధృతంగా కొనసాగుతుందని ప్రభుత్వం కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు.అర్హత కల్గిన ప్రతికార్మికునికి దళితబంధు,బిసిబంధు పథకాలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటీయూ నాయకులు బుస్స చంద్రయ్య,యూనియన్ నాయకులు అధ్యక్షులు నర్సిములు,ప్రధానకార్యదర్శి సుభాన్,ఉపాధ్యాక్షులు సధాకర్,మల్లేష్ యాదవ్, హుస్సేన్,నర్సమ్మ,కమలమ్మ,పెంటమ్మ,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కార్మికుడిపై ఖాకీ రౌడియిజం

**- లాఠీ దెబ్బలకు కుప్పకూలిన కార్మికుడు**
**- ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న నాగేష్**
**- బండలు కావాలని పిలిచి కొట్టారని బాధితుడి కుటుంబీకులు ఆరోపణ**

బషీరాబాద్,జూలై 19,ప్రభాతవార్త:
బండలు కావాలని మాయమాటలు చెప్పి.ఓ కార్మికుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిచి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చితక బదడంతో లాఠీ దెబ్బలు తాళలేక ఫిడ్స్ వచ్చి పడిపోయిన సంఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది.బాధితుడు నాగేష్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన నాగేష్ ఓ మహిళ దగ్గర కొంత డబ్బులు అప్పుగా తీసుకొని చెల్లించకపోవటంతో మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మల్లెష్ పోలీస్ స్టేషన్ కు పిలిచి కొట్టాడని,ఆ దెబ్బలు తాళాలేక ఫిడ్స్ వచ్చి కింద పడి తలకు బలమైన గాయం కావటంతో వ్యక్తిని తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.బాధితుడిని పరీక్షించిన వైద్యులు నాగేష్ పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని వైద్యులు సూచించటంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు బాధితుడి కుటుంబీకులు తెలిపారు.
**ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్:-** నాగేస్ అనే వ్యక్తిని చావకొట్టినం అనటంలో ఎలాంటి వాస్తవం లేదు.ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్ కు పిలిచి విచారిస్తుండంగా ఫిడ్స్ వచ్చి కింద పడిపోయాడు.దీనిపై ఎలాంటి అనుమానాలు ఉన్నా మంగళవారం నాడు పలు విషయాలపై పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో తెలుసుకో వచ్చని ఎస్ఐ అన్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి



షాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

షాబాద్, జూలై 19, ప్రభాతవార్త :
తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమళ్ల ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ యాలాల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ మినీ స్టేడియంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను ఈనెల 30న చేవెళ్లలో విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులు ఇటీవలే మరణించిన ప్రజానాయకుడు సాయిచంద్,షాబాద్ మండలం కుమ్మరిగూడకు చెందిన నర్సింహ్మారెడ్డిలకు ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ఈనెల 30వ తేదిన చేవెళ్లలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10వేల కోట్ల కేటాయించాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు,ట్రైన్‌పాసులు,ఆరోగ్యకార్డులు, 300గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని, వడ్డీలేని రుణాలను కేటాయించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను స్వతంత్ర్య సమరయోదులుగా గుర్తించి గౌరవించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పనిచేసిన ఉద్యమకారులకు డబుల్ బెడ్‌రూం, దళిత బంధు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం, జిల్లా నాయకులు కుమ్మరి చెన్నయ్య, బేగరి రాజు, జనార్దన్, సీతారామ రాజ్ తదితరులు న్నారు.

**షాబాద్ మండల తెలంగాణ ఉద్యమకారుల నూతన కార్యవర్గం ఎన్నిక**

తెలంగాణ ఉద్యమకారుల సంఘం షాబాద్ మండల అధ్యక్షునిగా కుమ్మరి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ మతీన్, సహాయకార్యదర్శిగా శ్రీశైలంయాదవ్, తొంట నర్సింలు,కోశాధికారి కావలి భరత్, ప్రచార కార్యదర్శి శివ, మీడియా కార్యదర్శిగా దేశమల్ల శ్రీనివాస్, సంస్కృతిక కార్యదరి ్శగా రమేష్, గౌరవ సలహాదారులు యాదయ్యగౌడ్, మహిళా అధ్యక్షురాలుగా సయ్యద్ గౌసియాబేగం,ఉపాధ్యక్షురాలుగా లక్ష్మి, కార్యవర్గ సభ్యులు బాల్‌రాజ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మృతుని కుటుంబానికి వీర్లపల్లి శంకర్ ఆర్థిక సహాయం

జిల్లేడు చౌదరిగూడ, జూలై 19,(ప్రభాతవార్త):
మండల పరిధిలోని పద్మారం గ్రామానికి చెందిన బొమ్మగళ్ల భావయ్య మృతి చెందడంతో వారి కుంటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అందించారు. అదే విధంగా అంత్యక్రియలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి సానుబూతి తెలిపారు. అదే విధంగా సుభాష్ గౌడ్ ధశదిన కర్మలో పాల్గొని నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు నర్సింలు, సలీం,వేణు,మోహన్ కుమార్, అన్వర్, వెంకటేష్ యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తండాలో అభివృద్ధి జాడ లేదు



తాండాకు ఉన్న రోడ్డు దుస్థితి

జిల్లెడు చౌదరిగూడ, జూలై 19,(ప్రభాతవార్త):
తాండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లేడు చౌదరిగూడ మండలాధ్యక్షుడు చందు నాయక్ ఆరోపించారు. కేవలం ప్రకటనల్లో మాత్రమే అభివృద్ధి చూపించడం కాదు తాండాలకు వచ్చి చూడాలన్నారు. ధర్మతండ్యా పంచాయతీలో గంగ్యతాండ, దాస్యనాయక్ తాండాలకు రోడ్డు సరిగ్గాలేక అవస్థలు పడుతున్నామన్నారు. నాయకుల మెప్పు కోసం మాట్లాడటం సరికాదన్నారు. అభివృద్ధి చేసిచూపించాలన్నారు. అవసరమైతే మా తాండాలకు వస్తేసమస్యలు విన్నవిస్తామన్నారు.